



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట
గురువారం 21 ఆగష్టు 2025

# రోడ్లు గుంతల మయం

◆15 ఏళ్లుగా రోడ్ల సమస్యలే

◆వర్షం వస్తే బురద మయం, రాకపోకలు కష్టసాధ్యం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మల్కాపూర్ శివారు లోని టీచర్ కాలనీ చుట్టుపక్కల కాలనీ లు రోడ్ల గుంటలు ఏర్పడి వర్షాలు పడినప్పుడు నీళ్లు బుడద నిలిచి వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి సుమారు 15 ఏళ్ల క్రితం ఏర్పడిన టీచర్ కాలనీ ఇప్పటికీ ప్రాథమిక సౌకర్యాలకు నోచుకోలేదు. అప్పట్లో ఏర్పడిన వెంచర్లు ఒకదానికొకటి చుట్టూ పెరిగినా, ప్రధాన రహదారులు దారుణ స్థితిలోనే ఉన్నాయి. వర్షాలు పడితే గుంతలన్నీ నీటితో నిండి బురద మయమై, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. కొంతమంది వాహన దారులు గుంతల్లో జారి గాయపడి ఆసుపత్రుల పాలయ్యారు. కాలనీలో నివసిస్తున్న కుటుంబాలు ప్రతిరోజూ తమ ఇళ్లలోకి వెళ్లి రావడమే పెద్ద సవాల్‌గా

మిగతా 2 లో..

## కబ్జాదారులకు అండదండలా?

◆ కోట్ల విలువైన పార్కు స్థలం కబ్జా

◆ జిల్లాస్థాయి అధికారులు చర్యలు శూన్యం

◆ సూర్య కథనానికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మల్కాపూర్ శివారులో నేషనల్ హైవే పక్కనే వెంచర్ నిర్వాహకులు గ్రామపంచాయతీ 10% పార్కు స్థలాన్ని ఆక్రమించి చుట్టూ ప్రహరీ నిర్మాణం నోటీసులు జారీ చేసినా పట్టించుకోని కబ్జాదారులు జిల్లా అధికారులు విచారణ పేరుతో కాలయాపన ప్రజల్లో అనుమానాలు అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ శివారులో నేషనల్ హైవే పక్కన ఓ

మిగతా 2 లో..

## ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరపాలి



8 లో..

## ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి పల్లె పల్లె లోని ప్రతి ఒక్కరికి చెప్పాలి




## ప్రజలకు స్వచ్ఛమైన మంజీరా నీళ్ల సరఫరాపై జగ్గారెడ్డి రివ్యు

◆మున్సిపాలిటీ అధికారులకు అగ్ని పరీక్ష



**సంగారెడ్డి రూరల్ మేజర్ న్యూస్.**

సంగారెడ్డి పట్టణంలో మంజీరా నీటి సరఫరా వ్యవస్థలో వస్తున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించేందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, .

## ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

◆ప్రస్తుతం జిల్లా ఎల్లో అలర్ట్ లో ఉంది

◆మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలో భారీ వరద ప్రవాహ ఉధృతి వలన నష్టం వాటిల్లిన వాటిపై తాత్కాలిక మరమ్మత్తులు దిశగా జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం కలెక్టర్



మిగతా 2 లో..

## ప్రధాన రహదారి ప్రక్కన గుంతల మయమైన రోడ్డు

మున్సిపల్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

లిమున్సిపల్ కార్యాలయానికి కూత దూరంలో ఉన్న ప్రధాన రహదారి ప్రక్కన గుంతల మయమైన రోడ్డు

మిగతా 2 లో..

## ముందు చూపులేని సీఎం వల్లనే యూరియా కొరత

◆యూరియా కొరత తీర్చకపోతే రాష్ట్ర మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం

◆ తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే

5 లో..

# ప్రజలకు స్వచ్ఛమైన మంజీరా నీళ్ల సరఫరాపై జగ్గారెడ్డి రివ్యూ



(మొదటి పేజీ తరువాయి..)

మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బుధవారం రాజంపేట ఫిల్టర్ బెడ్‌ను సందర్శించారు. మున్సిపల్, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలిసి నీటి శుద్ధి ప్రక్రియ, సరఫరా వ్యవస్థను పరిశీలించి పలు సూచనలు చేశారు. 2010లో మంజీరా వాటర్ స్కీమ్ ప్రారంభించినప్పుడు ఒకేసారి పది ట్యాంకులు నిండేవని, గంటన్నర పాటు త్రాగునీటి సరఫరా జరిగేదని గుర్తు చేసిన జగ్గారెడ్డి, "ఇప్పుడు ఎందుకు అలాంటిది జరగడం లేదు? పాత విధంగానే తిరిగి సరఫరా జరగాలి. అందుకు అవసరమైన చర్యలు తీసుకోండి" అని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర విభజన అనంతరం మిషన్ భగీరథ కోసం సింగూర్ వద్ద వంద కోట్లతో నిర్మించిన ఫిల్టర్ బెడ్‌ను ఒక కాంట్రాక్టర్‌కి పదేళ్లపాటు మెయింటెనెన్స్‌కు ఇచ్చారని, అయితే కాంట్రాక్టర్ సరిగా పట్టించుకోకపోవడంతో డిస్ట్రిబ్యూషన్ లైన్లు దెబ్బతిన్నాయని అధికారులు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో వాడిన లైన్ల స్థానంలో కొత్త లైన్లు వేసినా అవి నాణ్యత లోపం వల్ల సమస్యలు సృష్టిస్తున్నాయని కూడా తెలియజేశారు. ఈ నేపథ్యంలో మిషన్ భగీరథ ద్వారా కాకుండా, పాత విధానంలో పది ట్యాంకుల ద్వారా మంజీరా నీటి సరఫరా జరగాలని జగ్గారెడ్డి సూచించారు. దీనికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని, అవసరమైన నిధుల వివరాలతో బడ్జెట్ తయారు చేయాలని ఆదేశించారు. అలాగే ఫిల్టర్ బెడ్ విస్తరణ కోసం మూడు ఎకరాల ప్రైవేట్ ల్యాండ్ కొనుగోలు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలని సూచించారు. స్థానికులు ఫిల్టర్ బెడ్‌లో ఇంకా పాత పద్ధతుల ప్రకారమే శుద్ధి జరుగుతోందని, అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నదని జగ్గారెడ్డికి వివరించారు. నిర్వహణను మున్సిపల్ అధికారులు స్వయంగా చేపట్టాలా? లేక ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించాలా? అనే అంశంపై జగ్గారెడ్డి అధికారులను ప్రశ్నించారు. గతంలో ఫిల్టర్ బెడ్‌కి కరెంట్ సరఫరా లేకపోవడంతో సంగారెడ్డి ప్రజల కోసం నెలకు రూ.6.5 లక్షల చొప్పున ఏడాది పాటు మొత్తం రూ.75 లక్షల ఖర్చుతో తన స్వంత నిధులతో జెనరేటర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా కొనసాగించారని స్థానికులు గుర్తు చేసుకున్నారు. అలాగే సబ్‌కాంట్రాక్టర్‌కు కాంట్రాక్టర్ డబ్బులు ఇవ్వనప్పుడు, జగ్గారెడ్డి స్వంతంగా రూ.20 లక్షలు ఇచ్చిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. చివరగా, ఫిల్టర్ బెడ్ నిర్వహణను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించేలా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లకు లేఖ రాసి విన్నవించాలనే నిర్ణయానికి జగ్గారెడ్డి వచ్చారు

# కబ్జాదారులకు అండదండలా?

(మొదటి పేజీ తరువాయి..)

ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు గ్రామపంచాయతీకి చెందాల్సిన 10 శాతం ల్యాండ్ పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి కోట్ల రూపాయల విలువైన భూమిపై చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఈ ఘటనపై గ్రామపంచాయతీ అధికారులు గత మూడు రోజుల క్రితం నోటీసులు జారీ చేసినా, కబ్జాదారులు పట్టించుకోవడమే లేదు. ఈ నేపథ్యంలో స్థానికులు "పేదవాళ్లకు ఒక న్యాయం పెద్దవాళ్లకు ఒక న్యాయమా?" అంటూ ప్రశ్నిస్తున్నారు. నిజాయితీతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి అక్రమాలు ఎక్కడ జరిగినా నోటీసులు జారీ చేస్తున్నా, పైస్థాయి అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ఇదే తరహాలో మునిదేవునిపల్లి గ్రామ శివారులో మరో వెంచర్ నిర్వాహకులు పూర్తి అనుమతులు లేకుండానే 60 శాతం ప్లాట్లు అమ్మేసి, చుట్టూ ప్రహరీ నిర్మించి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ ఘటనలపై జిల్లా పంచాయతీ అధికారి నోటీసులు జారీ చేసినా, అక్రమ నిర్మాణాలను తొలగించలేరు జిల్లా స్థాయి అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి విచారణ జరిపి అక్రమ కబ్జాలను తొలగించాలి. కానీ ఇప్పటివరకు అక్రమాలపై కథనాలు వెలువడినా చర్యలు మాత్రం శూన్యం. అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ప్రభుత్వ స్థలాలపై అక్రమ కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఇకపై ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# దుబ్బాక రెవెన్యూ డివిజన్ మంజూరు చేయాలని...

## ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం అందజేసిన... దుబ్బాక కాంగ్రెస్ నాయకులు..



**దుబ్బాక మేజర్ న్యూస్:**
దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం రెవెన్యూ డివిజన్ మంజూరు చేయాలని మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి కి దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ వినతి పత్రం అందజేశారు. రెవెన్యూ డివిజన్ మంజూరు విషయంలో గతంలో తీవ్ర అన్యాయం జరిగిందని. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా దుబ్బాక రెవెన్యూ డివిజన్ మంజూరు కోసం హామీ ఇచ్చారన్నారు. అన్ని నియోజకవర్గ కార్యాలయాలు కలిగి ఉన్న దుబ్బాకకు డివిజన్ చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దుబ్బాక రెవెన్యూ మంజూరు చేసి దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కొంగర రవి, శ్రీరాం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు గుంతల మయం

(మొదటి పేజీ తరువాయి..)

మారింది. వెంచర్ నిర్వాహకుల నిర్లక్ష్యం అధికారుల అను మతులే కారణమా? కాలనీ ఏర్పాటు చేసినప్పుడు రోడ్లు, డ్రైనేజీ, కరెంటు వంటి మౌలిక వసతులు కల్పించాల్సిన నిర్వాహకులు ఈ పనులను పూర్తిగా విస్మరించారు. అధికారులు కూడా సరైన వసతులు లేకుండానే అనుమతులు ఇవ్వడం వల్లే ఈ సమస్యలు వచ్చాయని స్థానికులు ఆరోపిస్తు న్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో 'మేము చేస్తాం ల మేము అభివృద్ధి తేవడం ఖాయం' అంటూ హామీలు ఇస్తున్న కొంతమంది నేతలు ఇలాంటి సమస్యల సమయంలో మాత్రం మౌనంగా ఉండడం ప్రజల ఆవేదనకు కారణమైంది. కాలనీవాసులు "ప్రజా ప్రతినిధులు నిజంగా అభివృద్ధి కోరుకుంటే ఇలాంటి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలి" అని అభిప్రాయపడుతున్నారు "ఇప్పటికైనా మా సమస్యలపై దృష్టి సారించి రోడ్ల మరమ్మతులు చేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలి. అభివృద్ధికి నోచుకోని మా కాలనీ కూడా సమగ్రంగా ఎదగాలి" అని కోరుతున్నారు

# ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి..)



అల్లాదుర్గ్ మండలంలో పర్యటించి మండల కేంద్రం లోని బట్టి కుంట తెగిపోయిన కట్టను పరిశీలించి అనంతరం చిల్వర్ గ్రామంలోని చెరువు కట్టను ఎమ్మార్వో ఇరిగేషన్ అధికారులతో పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసాయని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరిగింది అన్నారు. వర్షాలు వరద నీటితో లోతట్టు నీరు చేరిందని. అల్లాదుర్గ్ మండలంలో వర్షపాత నమోదు వివరాలు, వరద ప్రవాహ ఉధృతికి కోతకు గురైన రోడ్లు, చిలువూర్ చెరువు కట్టకు సంబంధించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇంకా ఆరంజ్ అలర్ట్ లో ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ తెలిపారు. చెరువులు నిండి అలుగు పారి ఇండ్లల్లో ప్రవేశించే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామన్నారు. రోడ్లు కోతకు గురైన దగ్గర, ఇసుక బస్తాలు సిద్ధం చేసుకుని అవసరమైన దగ్గర ఉపయోగించుకొని పునరుద్ధరించాలని ఆదేశించారు. లో లైన్ కాజ్ వేలు పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన రహదారి ప్రక్కన గుంతల

# మయమైన రోడ్డు

(మొదటి పేజీ తరువాయి..)

పట్టించుకోని మున్సిపల్ అధికారులులి మెదక్ పట్టణంలోని పాత బస్టాండ్ ఎదురు గా పిల్లిదిడ్డి , ఖిలా, వెళ్ళే ప్రధాన రహదారి పక్కనే పెద్ద గుంతగా ఏర్పడి ప్రమాదంగా మారిన పట్టించుకునే నాథుడే లేకుండా పోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సాక్షాత్తు మున్సిపల్ కార్యాలయానికి కూత దూరంలో ఉన్న ఈ యొక్క రహదారి ధ్వంసమై గుంతగ ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉండి ప్రజలు, విద్యార్థి, విద్యార్థినులు, వృద్ధులు , తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు, అయిన మున్సిపల్ అధికారులు మరమ్మత్తులు కూడా చేపియాలేని స్థితిలో ఉన్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రోజుకు వందలమంది పాదచారులు ,టూ వీలర్ వాహనదారులు అక్కడినుండి, కళాశాలలకు, పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రయాణం కొనసాగిస్తుంటారని, టు వీలర్ వాహనాలు స్కిట్ అయి గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వ బాలికల పాఠశాలకు వెళ్లే విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని వెంటనే ఈ రహదారికి మరమ్మత్తులు చేయాలని ప్రజలందరూ డిమాండ్ చేస్తున్నారు.

# యూరియా అందరికీ అందుబాటులో వుండే విదంగా పటిష్ట చర్యలు

**900 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో వుంది,**
**ఇంకో 1500 మెట్రిక్ టన్నుల యూరియా 10 రోజులో రానుంది.**
**అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేసి సహకరించాలి.**
**రిజిస్టర్ లు అప్డేట్ ఉండాలి**
**నిరంతర పర్యవేక్షణ ముఖ్యం**
**యూరియా నిల్వల పైన సమాచారం ఇవ్వాలి**
**స్పష్టం చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లా లో ఎక్కడ యూరియా కొరత లేకుండా అధికారులు ప్రతీ రోజూ క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలనీ లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు

బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని , పాపన్నపేట మండలం లక్ష్మీ నగర్ గ్రామంలోని ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రం కలెక్టర్ పరిశీలించారు. విక్రయ దారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు. ఎరువుల రైతులతో మాట్లాడారు. కేవలం యూరియా నే కాకుండా నత్రజని ఆధారిత కాంప్లెక్స్ ఎరువులను, నానో యూరియానుకూడావాడవలసిందిగాసూచించారు. ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు కొద్దిమంది కావాలని వదంతులు సృష్టించడం ద్వారా రైతులు సెప్టెంబర్లో కొనవలసిన యూరియా కూడా ఇప్పుడే కొనడానికి షాపులు దగ్గర రావడంతో రద్దీ పెరుగుతుందని అలానే వదంతులు నమ్మవద్దని వచ్చే పది రోజుల్లో ఇంకా 1500 మెట్రిక్ టన్నుల యూరియా మన జిల్లాకు రావడానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని తెలిపారు సెప్టెంబర్ లో కూడా మన అవసరానికి తగ్గట్టు 4000 మెట్రిక్ టన్నుల యూరియా వ్యవసాయ శాఖ నుండి మన జిల్లాకు తప్పకుండా పంపడం జరుగుతుందని వ్యవసాయ శాఖ డైరెక్టర్ తెలిపారని కలెక్టర్ చెప్పారుయూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా రెండు రోజులకోసారి వస్తుందని వారి విస్తీర్ణాన్ని బట్టి మళ్ళీ తీసుకోవచ్చు అని కలెక్టర్ రైతులకు తెలియజేశారు. ప్రతి రైతు అవసరాలను బట్టి కొనుగోలు చేయాలన్నారు. ఒకే షాప్ దగ్గర క్రౌడ్ కాకుండా.... రైతులు ఇబ్బంది పడకుండా...యూరియా కొనుగోలు చేసుకునేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు ఇలాగే సాగు కి సరిపడా యూరియా అమ్మకం పూర్తి అయ్యే వరకు వ్యవసాయ, స్పెషల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఏ మండలం లో ఎంత స్టాక్ ఉందనే సమాచారం రైతులకు తెలపాలన్నారు ఎవరికైన ఇబ్బంది కలిగితే మండల వ్యవసాయ అధికారి లేదా విస్తరణ అధికారిని సంప్రదించ్చాలన్నారు

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన కలెక్టర్

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

**జిల్లాలో యూరియా కొరత లేదు.**
**రైతులకు బయోమెట్రిక్ ద్వారా యూరియా విక్రయాలు.**
**గురుకుల పాఠశాలలో శానిటేషన్ లోపాలపై కలెక్టర్ అసహనం, వెంటనే మెరుగుపరచాలని ఆదేశం.**
**ఈపాస్ యంత్రాల ద్వారా యూరియా విక్రయించాలని ఆదేశం.**

నారాయణఖేడ్ డివిజన్, సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నీటి నిలువ సామర్థ్యం, ప్రాజెక్టుకు వస్తున్న ఇన్ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను అధికారులను అడిగితెలుసుకున్నారు. ప్రాజెక్టు కుడి ,ఎడమ కాలువల ద్వారా ఎంత విస్తీర్ణంలో పంటలు సాగు వివరాలు నీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్కు వివరించారు. ప్రాజెక్టు ద్వారా కుడి కాలువ కింద 4080, ఎడమకాల ద్వారా ఎడమకాల ద్వారా 1980 ఎకరాలకు సాగునీరు అందుతుందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ప్రాజెక్టు కుడి కాలువ ఎడమ కాలువలలో జరుగుతున్న పూడికతీత చెట్ల తొలగింపు పనులకు జెసిబిలను ఉపయోగించి త్వరగా పూర్తీ అయ్యేలా చూడాలని ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. చెరువులు నిండిన పరిస్థితుల్లో ప్రజలు చెరువుల వద్దకు వెళ్లకుండా, ముఖ్యంగా చెరువు కట్ట దగ్గర జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. త్వరలో మండలంలోని అప్రోచ్ రోడ్ల నిర్మాణం, మరమ్మత్తు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎఫ్ డి ఆర్ నిధులతో మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ప్రతిపాదన సిద్ధం చేయాలని ఈ సందర్భంగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకట సాయి ఫర్టిలైజర్స్ దుకాణంలో ఎరువుల విక్రయాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని, యూరియాను పంట సాగుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ టీం ద్వారా యూరియా అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు, ధరల పట్టికను ప్రదర్శించాలని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఈసందర్భంగా ఎరువుల దుకాణం లో స్టాక్ రిజిస్టర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

***నల్ల వాగు రెసిడెన్షియల్ పాఠశాల సందర్శించిన కలెక్టర్.***

సిర్గాపూర్ మండల పరిధిలో భాగంగా కలెక్టర్ పి ప్రావిణ్య నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లు నల్ల వాగు లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి మెరుగుపరచాలని పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం నాణ్యమైన విద్యను రెసిడెన్షియల్ పాఠశాలలో అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో డైనింగ్ హాలు కిచెన్ షెడ్డు స్టోర్ రూమ్ లోని తరగతి గదులను పరిశీలించారు. శానిటేషన్ సమస్య వల్ల అనేక రకాల సమస్యలు అవకాశం ఉన్నందున శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి పరిస్థితిని మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. అంటువ్యాధులు విష జ్వరాలు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ముందుగా సానిటేషన్ సమస్యను మెరుగు పరచాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందికి సూచించారు.. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఇరిగేషన్ డివిజన్ ఈ ఈ సుందర్ ,డి ఈ పవన్ కుమార్, సిర్గాపూర్ తాసిల్దార్ హేమంత్ కుమార్,,రెవెన్యూ శాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు ,ఇరిగేషన్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 22న ఉపాధి హామీ ఆధ్వర్యంలో తెలంగాణ పనుల జాతర

## డి ఆర్ డి ఓ, జ్యోతి.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

తెలంగాణ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఈనెల 22 నుండి పనుల జాతర 2025 కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. పనుల జాతరలో భాగంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అంకితభావంతో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి ఈనెల 22న జిల్లాలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు రాష్ట్ర మంత్రులతో పనుల జాతర లో భాగంగా చేపట్టనున్న అభివృద్ధి పనులు ప్రారంభించడానికి ఏర్పాటు చురుకుగా సాగుతున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో చేపట్టనున్న నూతన గ్రామపంచాయతీ నిర్మాణాలు అంగన్వాడి భవనాల నిర్మాణాలు స్వచ్ఛభారత్ ద్వారా నిర్మించే ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ సగ్రిగేషన్ షెడ్ కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ ,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టనున్న గ్రామీణ రహదారుల నిర్మాణం తదితర పనులకు, ఈనెల 22న స్థానిక ఎమ్మెల్యేలు ఎంపీలు రాష్ట్ర మంత్రులతో శంకుస్థాపన పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి ఉపాధి పథకం లో జీవనోపాదుల అభివృద్ధి పనులు లో భాగంగా వ్యక్తిగత ఆస్తుల కల్పన కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు పశువుల కొట్టాల నిర్మాణం కోళ్ల షెడ్ల నిర్మాణం గొర్రెల షెడ్ల నిర్మాణం కొత్త వ్యవసాయ బవుల నిర్మాణం, పండ్లతోటల పెంపకం, వానపాముల ఎరువుల తయారీ లాంటి పనులకు మంజూరు ఉత్తర్వులను ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఫలవనాలు, వనమహోత్సవం, నీటి సంరక్షణ కోసం జల నిధి లాంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పనుల జాతరలో భాగంగా జిల్లాలో 2451 పనులకు రూ. 1959.52 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పశువుల కొట్టాల నిర్మాణం కోసం 668 యూనిట్లకు ఒక్కో యూనిట్కు రూ. 94,000 చొప్పున, 36 గొర్రెల షెడ్డు నిర్మాణానికి ఒక్కో షెడ్డు కు రూ. 1.20 లక్షలు, కోళ్ల షెడ్డులు 24 మంజూరైనట్లు ఒక్కో షెడ్డు నిర్మాణానికి రూ. 0.50 లక్షలు, వర్మీ కంపోస్ట్ తయారీ యూనిట్లు 60 మంజూరైనట్లు ఒక్కో యూనిట్ ఏర్పాటుకు రూ. 0.24 లక్షలు, అజోల్ల షెడ్లు 30 మంజూరైనట్లు వీటికి ఏర్పాటుకు ఒక్కో యూనిట్ కు రూ. 0.20 లక్షలు , జిల్లాలో నాలుగు చోట్ల చెక్ డాం నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఒక్కో చెక్ డ్యాం నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. జిల్లాలో 1500 ఇంకుడు గుంతల నిర్మాణానికి ఒక్కో ఇంకుడు గుంత నిర్మాణానికి రూ. 8 వేల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. 27 గ్రామపంచాయతీ నిర్మాణం కు నిధులు మంజూరైనట్లు తెలిపారు ఒక్కో గ్రామపంచాయతీ నిర్మాణానికి 20 లక్షల రూపాయలు, 62 అంగన్వాడీల కేంద్రాన్ని నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఒక అంగన్వాడీ కేంద్ర నిర్మాణానికి రూ. 8 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. 40 పాఠశాలలో స్కూల్ టాయిలెట్స్ నిర్మాణం కోసం రూ. రెండు లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులను ఈనెల 22వ తేదీన ఆయా నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు స్థానిక ప్రజాప్రతినిధుల చేతిలో మీదుగా ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 22న ఉపాధి హామీ పథకంలో వ్యక్తిగత లబ్ధిదారులకు చెందిన కనీసం ఒక యూనిట్ను ఒక గ్రామంలో శంకుస్థాపన చేసేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు చర్యలు చేపట్టినట్లు డిఆర్డిఓ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.

# కాలువలపై కబ్జా... కాలనీల్లో నీటి ముప్పు

## భారీ వర్షాలతో ....బంధం కొమ్ము జలదిగ్బంధం...

## నాలాలపై... అవంతిక ప్రాజెక్ట్ సంస్థ నిర్మాణాలు...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపాలిటీ, పరిధిలోని బంధం కొమ్ము, కాలనీలల్లో నీరు చేరి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు, ఎదుర్కొంటున్నారు.

వారం రోజులుగా, కురుస్తున్న, భారీ వర్షాల వల్ల ,పెద్ద చెరువు, బంధం కొమ్ము చెరువులు అలుగులు పారడంతో, కాలువల ద్వారా ,వెళ్లే నీరు కాలనీ-లకు చేరి ప్రజలు అవస్థలు పడుతున్నారు.బంధం కొమ్ము చెరువులు, ప్రధాన కాలువలు, నాళాలు,మూసివేయడంతో, కాలువలు ద్వారా వెళ్లే నీరు కాలనీలోకి చేరిపోతుంది. దీంతో బయటకు వెళ్దామంటే కాలనీ ప్రజలు జంతువుతున్నారు.కాలనీ ప్రజలు అందరూ కలిసి హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో, బుధవారం హైడ్రా అధికారులు, బంధం కొమ్ము ల్లో పర్యటించారు.కాలువలు, నాలాలు, కబ్జా చేస్తే , ఎంతటి వారైనా సరే, ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పిన అధికారులు,బంధం కొమ్ము గ్రామస్తులు సాయి మాట్లాడుతూ... బంధం కొమ్ము నాలాలను మళ్లించిన అవంతిక నిర్మాణ సంస్థ, చెరువులు కుంటలు నిండి, నీరు అలుగుల ద్వారా, ఉదృతంగా ప్రవహిస్తుంటే ,ఎక్కడ నీరు అక్కడే, జామై కాలనీలలోకి చేరిపోతుంది.

గతంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, అమీన్పూర్ లో పర్యటించి, అవంతిక సంస్థ నాళాలు ,కబ్జా చేసిన విషయం గ్రామస్తులు తెలిపిన గాని అవంతిక సంస్థ పై చర్యలు తీసుకోకపోవడం, చాలా విడ్డూరం అని ఆయన తెలిపారు.



## వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి

**రామాయంపేట మేజర్ న్యూస్**




వినాయక చవితి పండుగ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రామాయంపేట సిఐ వెంకట రాజా గౌడ్ ఈ సందర్భంగా మంగళవారం పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వినాయక చవితి మండప నిర్వహకులను ఉద్దేశించి మాట్లాడుతూ వినాయక మండపం ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.వినాయకుల ఊరేగింపులో తప్పకుండా పోలీస్ అనుమతి పొందాలని. ప్రతి గణపతి మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఇబ్బందులు తలెత్తవన్నారు.మండపాల వద్ద ఇద్దరిని వాలంటీర్లు ఏర్పాటు చేసుకోవాలని.ఏదైనా అత్యవసర తక్షణ సాయం అవసరమైనప్పుడు 100కు డయల్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రాజేష్, హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, రైటర్ రాజు, కానిస్టేబుల్ మహేష్, ఆమని, మానస,మాజీ ఎంపీటీసీ చింతల స్వామి,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్అజీజ్,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ మావురం రాజు, రంజిత్ గౌడ్,పన్యాల వెంకటరెడ్డి,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,నాయిని లక్ష్మణ్,ప్రశాంత్ గౌడ్,గ్రామస్తులు చలమేటి నాగరాజు, ఇక్బాల్,తలహా, తదితరులు పాల్గొన్నారు.

## దైవ కృప తోనే ప్రజలు సుభిక్షం.

### విగ్రహ ప్రతిష్టాపన పూజలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

దైవ కృపలోనే ప్రజలు సుభిక్షమని టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు బుధవారం నాడు లోపలి కోట హనుమాన్ మందిరం కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాడుగుల సర్వోత్తమ శర్మ పురోహిత బృందం ఆధ్వర్యంలో ఈశ్వర నవగ్రహ పునర్ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన లోనే మనశ్శాంతి లభిస్తుందని ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడుచుకోవాలన్నారు. భక్తి లోనే భుక్తి విముక్తి దొరుకుతుందన్నారు. ఆ పార్వతీ పరమేశ్వరుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భగవంతుని వేడుకుంటున్నామన్నారు. అంతకు ముందు ఉదయం ఆవాహిత దేవత పూజ , తులాలగ్న సుముహూర్తమున యంత్ర విగ్రహ ప్రతిష్ట పూజలు మధ్యాహ్నం బలి ప్రధానం మహా పూర్ణావతి తదితర పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ నవగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొన్నారు. పాల్గొనిఈకార్యక్రమంలో లోపటి కోట పద్మశాలి సంగం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ. మాజీ కౌన్సిలర్ పట్లూరు నాగరాజుగౌడ్,లాల్ బంద్ సత్యనారాయణ, శంకర్ గౌడ్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, మునిపల్లి వెంకటేశం, మాణిక్ ప్రభు, రాష్ట్ర మాజీ బీసీ డైరెక్టర్ పట్నం సుభాష్, నాగారం పెంటయ్య. ఆంజనేయులు, మనోహర్, తదితర భక్త బృందం పాల్గొన్నారు.



## ఐటీ అభివృద్ధికి రాజీవ్ గాంధీనే కారణం



**సంగారెడ్డి రూరల్ మేజర్ న్యూస్.**

దేశంలో సమాచార సాంకేతిక రంగం (ఐటీ) అభివృద్ధికి పునాది వేశింది రాజీవ్ గాంధీనే అని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి అన్నారు. బుధవారం సంగారెడ్డిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా నిర్మలారెడ్డి మాట్లాడుతూ, “కాంగ్రెస్ ప్రధాన మంత్రుల పాలనలోనే దేశం ఆధునిక అభివృద్ధి దిశగా అడుగులు వేసింది. ముఖ్యంగా రాజీవ్ గాంధీ దూరదృష్టి వల్లే నేడు భారత్ ఐటీ రంగంలో ప్రపంచంలో గుర్తింపు పొందింది. ఆయన కలలుగన్న డిజిటల్ ఇండియా ఆలోచనను మనం కొనసాగిస్తున్నాం” అని అన్నారు.ప్రజలు కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిని మరచిపోలేరని ఆమె స్పష్టం చేశారు. “రాజీవ్ గాంధీ ఆశయాలు, ఆయన కలలు నెరవేర్చడం కోసం మేము కృషి చేస్తున్నాం. అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం” అని నిర్మలారెడ్డి తెలిపారు.

## ఆహార భద్రతలో తెలంగాణ ముందంజ: ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆనంద్

**సంగారెడ్డి రూరల్ మేజర్ న్యూస్.**




దేశవ్యాప్తంగా ఆహార భద్రతా చట్టం అమలులో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆనంద్ అన్నారు. బుధవారం సంగారెడ్డిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.“ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడంలో తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. దీనివల్ల రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది” అని ఆయన పేర్కొన్నారు.ఇక పంజాబ్ ఫుడ్ కమిషన్ సభ్యులు ఇటీవల సంగారెడ్డి జిల్లాలో ఆహార భద్రతా అమలు తీరును ప్రత్యక్షంగా పరిశీలించారని, ఇక్కడి విధానం పట్ల ప్రశంసలు తెలిపారని ఆనంద్ వెల్లడించారు. “ఇది తెలంగాణ సాధించిన మరో విశేషం. భవిష్యత్తులో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం” అని ఆయన అన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట పట్టణం మరియు మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా సదాశివపేటలో అందజేశారు...మొత్తం 25 సీఎంఆర్ఎఫ్ చెక్కుల గాను వాటి విలువ రూ.579000 రూపాయలు ..సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు... మధ్యవర్తత్వం లేకుండా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు... ఇట్టి కార్యక్రమంలో PACS చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడీల సుధీర్రెడ్డి ఎంపీపీ కిష్టయ్య మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి మండల పట్టణ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు చిలమల్లన్న పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు నిజాముద్దీన్ మాజీ కౌన్సిలర్లు మోబిన్ నశీర్ కళిం పటేల్ జున్ను మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి మానేయ సంఘన చంద్రన్న గొర్రె కాపరుల మాజీ డైరెక్టర్ నగేష్ కురుమ నాయకులు గోపాల్ రెడ్డి యాదయ్య శ్రీశైలం శంకర్ రాజు రాజశేఖర్ రెడ్డి రమేష్ నర్సింలు మానయ్య చంద్రన్న గోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ముందు చూపులేని సీఎం వల్లనే యూరియా కొరత



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన తెచ్చాడని, రేవంత్ రెడ్డి అందాల పోటీ మీద పెట్టిన శ్రద్ధ, యూరియా సరఫరా మీద పెట్టలేదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా సమీక్ష చేయకుండా ఇంతటి దుస్థితి తెచ్చాడు అని ఆరోపించారు. కేసీఆర్ రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే.. రేవంత్ రెడ్డి రైతులను అత:పాతాళంలో పడేశారని చెప్పారు. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగితే... రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, యూరియా కొరతతో రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం కుంభ కర్ణుడిలా నిద్రిస్తోందన్నారు. పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని చెప్పారు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు రూ. 1300 కోట్ల బోనస్ డబ్బులు ఇవ్వలేదన్నారు. బడే బాయ్ నరేంద్ర మోడీ, చోటా బాయ్ రేవంత్ రెడ్డి కలిసి రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. రైతులు యూరియా కొరతతో అల్లాడుతుంటే కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సీఎం రేవంత్ రెడ్డి 51సార్లు డిల్లీ వెళ్ళి సాధించారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పితే కేసీఆర్ తిట్టడం తప్ప సాధించింది ఏమిటి అని ప్రశ్నించారు. వెంటనే రైతులకు యూరియా అందించాలని, లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదన్నారు. ఊర్లలో కాంగ్రెస్ మంత్రులను, కాంగ్రెస్ నేతలను తిరగనివ్వమని, ఎక్కడిక్కడ అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల వెంకటరెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, వివిధ గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## మోయ తుమ్మెద వాగును పరిశీలించిన కలెక్టర్

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



నంగునూరు మండలంలోని మోయ తుమ్మెద వాగుపై ఘనపురం గ్రామం, ఖాతా గ్రామంలోని చెక్ డ్యామ్ లు లో లెవెల్ వంతెనలను బుధవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పది రోజులుగా నీరు చెక్ డ్యామ్ నుండి ప్రవహిస్తోందని, ఇక్కడ నుండి కోహెడ మండలం మీదుగా లోయర్ మానేరు డ్యామ్ లోకి నీరు వెళ్ళుతోందని రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. వర్షపాతం పెరిగితే లో- లెవెల్ వంతెన పైనుండి నీరు వెళతాయని ఆ సమయం రాకపోకలు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిరంతరం పర్యవేక్షణ చెయ్యాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. వంతెన కింది భాగంలోని పైప్ లలో గడ్డి తుంగ తొలగించాలని చెప్పారు. చెత్త చెదారం చేరకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లింగం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## 23న చలో హైదరాబాద్ టీచర్లు పెద్దఎత్తున తరలిరావాలి పిలుపునిచ్చిన యుయస్పీసీ

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పీసీ) ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు యుయస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు కొంగోటి యాదగిరి, వెంకట్ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రావు పద్మా రావు లు పిలుపునిచ్చారు. జిల్లా నుంచి టీచర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. బుధవారం మెదక్ లో వారు విలేకర్లతో మాట్లాడారు. మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందని విమర్శించారు. మేనిఫెస్టోలో పొందుపరచి ఎన్నికల హామీలను అమలు పరచడం లేదని ఆరోపించారు. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యాన్ని విడుదల చేయాలని ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ ,హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలన్నారు. డిఎడ్, బిఎడ్ అర్హతలున్న ప్రతి ఎస్జీటి లకు పిఎస్ హెచ్ఎం ప్రమోషన్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించా లన్నారు. టీచర్ల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికి మంత్రులు, ఆఫీసర్ల కమిటీలు వేసినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత నెలలో దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని యుఎస్పిసి నిర్ణయించిందన్నారు. గత నెల 23, 24, 25 తేదీల్లో తహసీల్దార్ల ద్వారా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి మెమోరా ండాలు సమర్పించామని, రెండవ దశలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రాలు అందజేశామని అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. సమస్యలు పరిష్కరించడం లేనందున అనివార్యంగా ఈ నెల 23న హైదరా బాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉపాద్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# సెప్టెంబర్ 1న జరిగే మహాధర్నా ను విజయవంతం చేయండి

**మెదక్ జిల్లానుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరై మహా ధర్నా ను విజయవంతం చేయాలి**

**పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి, హావేలి ఘనపూర్ మండలం ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి**

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ ఒకటవ తేదీన పింఛన్ విద్రోహ పురస్కరించుకొనిపిఆర్టి యూ టీఎస్ రాష్ట్ర శాఖ హైదరాబాద్ లోనీ ఇందిరా పార్కు వద్ద చేపట్టిన మహాధర్నకు సంబంధించిన వాల్ పోస్టర్ మంగళవారం రోజు హవేలీఘనపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల వనరుల కేంద్రం స్థానిక మండలం విద్యాధికారి నాచారం మధుమోహన్ గారు ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో %PRTUTS% రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి మరియు నరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ .. సిపిఎస్ విధానం ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపముగా మారిందనిసిపిఎస్ రద్దు అయ్యేంతవరకు పిఆర్టియు పోరాటం సాగిస్తోందని అని , ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధముగా సి పి ఎస్ రద్దు చేసే ప్రక్రియ చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు ఈ మధ్యనే కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వము జారీ చేసిన మెమో నంబర్ 57 ప్రకారం పాత పింఛన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని వారు కోరారు. సెప్టెంబర్ ఒకటవ తేదీ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్ల శిబిరానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జనరల్ రోస్ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతున్నారని వారు చెప్పారు. ఈ ధర్నా శిబిరానికి మెదక్ జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై మహా ధర్నాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి సిపిఎస్ రద్దు చేయవలసిన ఆవశ్యకతను తెలియజేయవలసిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు త్యార్ల శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, శశి కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు శివరాజ్. తదితరులు పాల్గొన్నారు



# రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి.

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయానికి సరిపడా యూరియా ను సరఫరా చేయాలని కోరుతూ సిద్దిపేట ముస్తాబాద్ రహదారి పై రైతులు నిరసన తెలిపారు. పూర్తి వివరాల్లోకి వెళితే సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో రైతులకు సరిపడా యూరియా ఇవ్వడం లేదని తెలుపుతూ గ్రామంలో ని రోడ్డు పై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కో పాస్ బుక్ కు రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారని,స్టాక్ ఐపోయాయని అంటున్నారని వాపోయారు. తక్షణమే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రైతులకు కావాల్సిన యూరియా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## దుబ్బాక మండల స్థాయి

# ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం

## దుబ్బాక ఏం ఇ ఓ ప్రభుదాస్..



**దుబ్బాక మేజర్ న్యూస్:**
దుబ్బాక మున్సిపాలిటీ లచ్చపేట వార్డులోని తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేటలో ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు దుబ్బాక మండల విద్యాధికారి జె .ప్రభుదాస్ తెలిపారు. ఎంఈఓ జె.ప్రభుదాస్ నేతృత్వంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వి ఓ ఎ లు, మున్సిపాలిటీ ఆర్పీలు పాల్గొన్నారు.లి ఉల్లాస్ నవభారత్ సాక్షరతా కార్యక్రమం.ఎ ˊదస్సులో ఉల్లాస్ కార్యక్రమ లక్ష్యాలను వివరిస్తూ 15 ఏళ్లు దాటిన నిరక్షరాస్యులకు ప్రాథమిక అక్షరాస్యతతో పాటు డిజిటల్ సాంకేతికత ఆర్థిక అక్షరాస్యత జీవన నైపుణ్యాలు వృత్తి విద్య నిరంతర విద్య వంటి అంశాలపై అవగాహన కల్పించబడిందనితెలిపారు.ఈ కార్యక్రమాన్ని నవభారత్ సాక్షరతా కార్యక్రమం (ఉల్లాస్) అనే పేరుతో కూడా పిలుస్తారన్నారు.ఉల్లాస్ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించడం జరిగిందన్నారు. టి ఓ ఎస్ ఎస్ ద్వారా డ్రాపవుట్ విద్యార్థులకు విద్యా అవకాశాలు...8వ లేదా 9వ తరగతిలో బడి మానేసి 10వ తరగతి లేదా ఇంటర్మీడియట్ పూర్తిచేయలేని విద్యార్థులను గుర్తించి వారిని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ టి ఓ ఎస్ ఎస్ ద్వారా ఎస్ ఎస్ సి ఇంటర్మీడియట్ కోర్సులకు చేర్పించే దిశగా అవగాహన కల్పించడమైనదన్నారు. ఇది వారి విద్యా ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించి భవిష్యత్తును వెలుగులు నింపేలా చేస్తుందని తెలిపారు. మండలంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు వివోఏలు ఆర్పీలు గ్రామ స్థాయిలో వి టి లకు లార్నర్స్ శిక్షణ ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు.దుబ్బాక మండల ఉల్లాస్ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ బుచ్చిబాబు ఏపియం టి.రామకృష్ణ శిక్షణ కార్యక్రమాల ఆర్పీలు బొంబాయి శ్రీనివాస్ బింగి శ్రీనివాస్ టి నవీన్ కుమార్ ఎంఆర్సి సిబ్బంది జి గణేష్ వి శ్రీధర్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివోఏ లు ఆర్పీలు పాల్గొన్నారు.

## గణేష్ మండపం ఏర్పాటుకు ముందస్తు సమాచారం తప్పనిసరి ఎస్సై మధుసూదన్ రెడ్డి

**మెదక్ మేజర్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన గణేష్ విగ్రహాలు పెట్టే ప్రతి ఒక్క నిర్వాహకులు మంగళవారం కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి కార్యాలయంలో ఎస్సై మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపిన ప్రకారం వివిధ గ్రామాలకు చెందిన చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక గణేష్ మండప నిర్వాహకులు https://policeportal.tspolice.gov.in/index.htm లింకుపై మీయొక్క గణేష్ మండపం వివరాలు అన్ని దిగువన తెలిపిన లింకులో నమోదు చేసుకుని ఒక సెట్ జిరాక్స్ పోలీస్ స్టేషన్ లో ఇవ్వగలరు మీరు సరైన సమాచారం ఇచ్చినచో ఇట్టి మండపాలకు పోలీసు వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరైన భద్రత ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఉంటుంది గణేష్ మండపాలకు విద్యుత్ సౌకర్యం యొక్క పూర్తి అవగాహన ఉండేటట్లు చూసుకోవడం మరియు వర్షాకాలం ఉండడం వలన విద్యుత్ షాక్ సర్క్యూట్ జరిగే ప్రమాదాలు ఉంటాయి శ్రద్ధ వహించగలరు గణేష్ మండపలను దారి వదిలి నిర్వహించుకోవాలనీ ఏ ఒక్కరికి ఎలాంటి రహదారి యొక్క బాధ లేకుండా చూసుకోవడం గణేష్ మండపాల నిర్వాహకుల యొక్క బాధ్యతని తెలపడం జరిగింది కాబట్టి ప్రతి ఒక్క వినాయక మండప నిర్వాహకులు సకాలంలో పూర్తి సమాచారం ఇచ్చి సహకరించగలరు అని ఎస్ఐ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు

## కాంగ్రెస్ నేతల విమర్శలకు కాళేశ్వరం ప్రాజెక్టుపై...

# ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి బదులిచ్చిన నాయకులు..

**కాంగ్రెస్ ఎంపీల పోరాట ఫలితం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా వారంలో రైతులకు అందుబాటు...**

**ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారు..**

**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్..జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్...**

**దుబ్బాక మేజర్ న్యూస్:**
అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ వారికి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి తెలియదు అని చేసిన వ్యాఖ్యలు కొత్త ప్రభాకర్ రెడ్డి అవివేకానికి అజ్ఞానానికి నిదర్శనం అని మండిపడ్డారు.


**కాళేశ్వరం ప్రాజెక్టు కాంగ్రెస్ పాలనలోనే ఆవిర్భావం..**
స్వర్గీయ మాజీ సీఎం డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించిందని తెలిపారు.ఈ ప్రాజెక్టు ద్వారా 36 లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించే లక్ష్యముందని గుర్తు చేశారు.దీని వ్యయం 32 వేల కోట్ల రూపాయలు కాగా పనులు మెగా కంపెనీకి అప్పగించబడినట్లు వివరించారు.

**బీఆర్ఎస్ అవినీతి ఆరోపణలు..**
ప్రాణహిత చేవెళ్లను రీడిజైన్ చేస్తామంటూ ఆంధ్ర కంపెనీ అయినా మెగా కంపెనీకి ఎలా ఇస్తారు. అని చెప్పి బీఆర్ఎస్ ప్రభుత్వం నాటకాలు ఆడిందని విమర్శించారు.చివరికి అదే మెగా కంపెనీకే పనులు అప్పగించి ప్రాజెక్టు ఖర్చును లక్ష కోట్లకు పైగా పెంచి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పేరును కాళేశ్వరంగా ప్రాజెక్టుగా పేరు మార్చి దానిని ఏటీఎం లాగా వాడుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.ఈరోజు ప్రాజెక్టు కుంగిపోయిన పరిస్థితికి బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి కారణమని సూటిగా నిలదీశారు.



**యూరియా సమస్యపై స్పందన..**
ఎంఎల్ఏ కొత్త ప్రభాకర్ రెడ్డి యూరియా విషయంపై అవగాహన లేకుండా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతులు నానో యూరియా వాడాలని దాని వలన అధిక లాభాలు ఉంటాయని చెప్పి యూరియా తగ్గించిన విషయం ఎమ్మెల్యే కు తెలవదా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ఎంపీల పోరాటం వలన కేంద్రం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు కేటాయించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతుల పక్షపాతి ప్రభుత్వం అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పైన చిల్లర ఆరోపణలు మానుకోవాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని హెచ్చరిస్తూ రైతుల అండగా కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ సీనియర్ నేతలు బాల్తె వెంకటేశం జీడిపల్లి రమేష్ నగరం నర్సాగౌడ్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీ రంగంలో రాజీవ్ గాంధీ సేవలు ఎనలేనివి



**అందోల్ మేజర్ న్యూస్:**
ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ రంగంలో ఆయన చేసిన అభివృద్ధి నేటి తరానికి ఎంతో దోహదపడుతుందని అందోలు, జోగిపేట మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు (సత్యనారాయణ ) అన్నారు. బుధవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని సందర్భంగా జోగిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ, ఆర్థిక పరిపుష్టికి స్వాతంత్ర్య సాధనకు గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసిందన్నారు. దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. భారతదేశంలో టెక్నాలజీ, ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి యువతకు ఎన్నో ఉపాధి అవకాశాల కల్పనకు ఆద్యుడు దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ అని కొనియాడారు.ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ రంగంలో ఆయన చేసిన అభివృద్ధి నేటి తరానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని నేతలు వెల్లడించారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రజలంతా కేంద్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివరాజ్, మాజీ కౌన్సిలర్లు డాకూరి శంకర్, నాగరాజు, మాజీ ఎంపిటీసి వెంకటేశం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ నుండి నిజామాబాద్ కు నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి




**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని బస్ స్టాండ్ లో బుధవారం నారాయణఖేడ్ నుండి నిజామబాద్ కి నూతన బస్సును ప్రారంభించిన నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నుండి నిజామాబాద్ కు ఎక్కువగా ప్రజలు ప్రయాణిస్తుంటారు ఈ బస్సు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తహెర్ అలీ మాజీ ఎంపిటిసిలు పండరి రెడ్డి ముంతాజ్ సెట్ సుబర్, శంకర్ ముదిరాజు, కిషన్ నాయక్ గోవింద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణ సంఘం రాష్ట్ర పీఆర్వో కమిటీ కన్వీనర్ గా రాజశేఖర్ కులకర్ణి

## న్యాయ విభాగం కన్వీనర్గా విజయభాస్కర్ దేశ్పాండే కోకన్వీనర్ గా రవిశంకర్



**అందోల్ మేజర్ న్యూస్:**

తెలంగాణ బ్రాహ్మణ సంఘ సేవా సమాఖ్య (టీ బీఎస్-ఎస్ఎస్) పీఆర్వో కమిటీ రాష్ట్ర చైర్మన్ గా జోగిపేట కు చెందిన రాజశేఖర్ కులకర్ణి ఎన్నిక య్యారు. మంగళవారం వరంగల్లో జరిగిన కార్య క్రమంలో ఈమేరకు రాజ శేఖర్.. పదవీ స్వీకార ప్రమాణం చేశారు.. కాగా, రాష్ట్ర న్యాయ విభాగం (లీగల్ సెల్) కన్వీనర్ గా సంగారెడ్డి కి చెందిన విజయ భాస్కర్ దేశ్ పాండే, కో కన్వీనర్ గా సంగారెడ్డి కే చెందిన రవిశంకర్ కుమార్ లు కూడా పదవీ స్వీకార ప్రమాణం చేశారు. ఇక టీ బీఎస్ఎస్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా శ్యామ్ రావు పట్వారీ, వాసుదేవ రావు, సురేష్ జ్యోషి, మహిళా విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గా శిరీష కులకర్ణి, యువజన విభాగం సహాయ కార్యదర్శులుగా పాండు రంగా రావు, మారుతి రావు, తిరుమల్ రావు లు కూడా నియామకమయ్యారు.. ఈ సందర్భంగా టీబీఎస్ఎస్ఎస్ చైర్మన్ జగన్మోహన్ శర్మ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోత్కూరి రాము, వైద్య ప్రభాకర శర్మ, నెమలికొండ కిరణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఎస్ ను రద్దు చేయాలి

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తాళ్ల శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు పంతులు రాజు ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహించనున్న మహాధర్నా పోస్టర్ను బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని కోరారు. సీపీఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారింద న్నారు. మహాధర్నాకు జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం సైతం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రేగోడ్ యంఇ ఓ గురునాథ్,పాపన్నపేట పాఠశాల హెచ్ ఎమ్ మహేశ్వర్ ,రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు అంజనాచారి,వెంకట్రామిరెడ్డి,ఉపాధ్యాయులు వెంకటేశం, అంజగౌడ్,భట్టు నాగరాజు,ప్రవీణ్, వేణుగోపాల్ రెడ్డి, నింగప్ప, కృష్ణకాంత్, మోహన్ రావు, శ్రీహరి,ఇందిర,రజిత తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో సందర్శనలు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం నాడు రాయికోడ్ మండల వ్యవసాయ అధికారిని సారిక ఖంజమల్పూర్ మరియు మాటూరు గ్రామాల్లోని అధిక వర్షాలకు నష్టపోయిన పంటల క్షేత్ర సందర్శన చేయడం జరిగింది క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం నిన్నటి వరకు కురిసిన అకాల వర్షాలకు పత్తి, పెసర,మినుము,మిర్చి మరియు చెఱకు చేలల్లో



నీరు ఎక్కువగా నిల్వ ఉండటం కారణంగా ఎరువులను పై పాటుగా వేయటం కంటే స్ప్రే రూపంలో పిచికారి చేయడం ద్వారా ఎరువును పంటకు వేయగలరు, ఎందుకనగా అధిక వర్షాల వలన నేలలో నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం మూలాన మొక్క ఎరువులను గ్రహించుకోలేదు కావున పై పాటగా పిచికారీ చేయడం వలన ఎరువులను గ్రహించుకునే సామర్థ్యం పెరుగుతుంది.చేనులో నిలబడి ఉన్న నీటిని కాలువల ద్వారా తీసి 19:19:19 ను ఎకరాకు కేజీ చొప్పున పై పాటుగా పిచికారి చేసుకోగలరు.నానో యూరియా ను ఎకరానికి 500 చొప్పున పిచికారీ చేసుకోవాలి.మరియు ఎండు తెగులు సోకిన యెడల కాపర్ ఆక్సి క్లోరైడ్ ను లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున పిచికారీ చేసుకోవాలి ఈయొక్క కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు శివ కుమార్,నిఖిల్,నవీన్ మరియు రమేష్ లు రైతులు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాట శ్రీనివాస్ గౌడ్



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

భారతదేశ మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు వారి నివాసంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన స్మృతిని స్మరించుకున్నారు. శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "రాజీవ్ గాంధీ గారు ఆధునిక భారతానికి పునాది వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని, ఐటీ, టెలికాం విప్లవానికి దారి తీసారన్నారు. ఆయన కలలను నెరవేర్చడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ధర్మం" అని పేర్కొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఐటీ రంగంలో సంస్కారనకు అద్యుడు దివంగత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులార్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డీ ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా పునర్వసు నక్షత్రం పూజలు

## సీతారామ కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

**మెదక్ మేజర్ న్యూస్**

మండలం లోని పాములపర్తి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం పునర్వసు నక్షత్రం సందర్భంగా నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ హరి పంతులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు, బిఆర్ఎస్ బి సి సెల్ మండల అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు, ఈ



కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ శ్రీ సీతారామచంద్ర మూర్తి అనుగ్రహం ఉండాలని, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతుందని, శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, చక్కగా రాములోరి కళ్యాణం నిర్వహించిన మ్యాకల కనకయ్య ముదిరాజ్ దంపతులకు దేవదేవతల అనుగ్రహం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాలరెడ్డి, మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరపాలి

## సోదరాభావంతో పండగలు జరుపుకోవాలి
## మెదక్ ఎస్పీ శ్రీ. డి. వి. శ్రీనివాస రావు ఐపిఎస్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని

మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించామన్నారు.. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ ఐఏయస్, మరియు జిల్లా ఎస్పీ శ్రీ డి. వి శ్రీనివాస రావు ఐపీఎస్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, వివిధ మండప నిర్వాహకులు,ప్రాంతీయ శాంతి కమిటీ సభ్యులు వారికున్న సందేహాలను, అభ్యర్థనలను అధికారులకు తెలియజేశారు. మండపాల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని, వర్షల కారణంగా డ్యామేజ్ అయిన రోడ్లను మరమ్మత్తు చేయాలని, నిమధ్యానం రోజున తాగు నీటి సదుపాయని కల్పించాలని కోరారు. సూచనలు పాటించాలి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.

ముందుగా వినాయక విగ్రహాల ప్రతిష్టపనకు ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలి.మండపల వద్ద నాణ్యమైన ఎలక్ట్రికల్ వైర్స్ ను వాడాలని సూచించారు.తోకిసులట జరగకుండా భక్తుల దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు.అగ్ని ప్రమాద నిరోధక చర్యలు పక్కాగా అమలు చేయాలి.మండపల వద్ద సరైన పార్కింగ్ సదుపాయని ఏర్పాటు చేసుకోవాలి.అత్యవసర పరిస్థితుల్లో మండపల నుండి బయటికి వెళ్లే మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలి.అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్, డిజేల వినియోగం పూర్తిగా నిషేధించాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. వాలంటీర్లను నియమించి, వారిని పోలీసులతో సమన్వయం కలిగి ఉండేలా చూడాలి. వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమబద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలి.పోలీసులూ, నిర్వాహకులూ పరస్పర సహకారంతో కలిసి పని చేయాలి. ఉత్సవాల సమయంలో ఎటువంటి మత సంబంధ విభేదాలు రాకుండా సోదరా భావంతో అన్ని పండగలు జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మెదక్ జాయింట్ కలెక్టర్ శ్రీ నగేష్ మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ మహేందర్ మరియు మెదక్ ఆర్డిఓ రమాదేవి నర్సాపూర్ ఆర్డీవో మెదక్ డియస్పి డి.ప్రసన్న కుమార్ గారు మరియు తూప్రాన్ డియస్పి శ్రీ. నరేందర్ గౌడ్ మరియు జిల్లా కు చెందిన సిఐ లు శ్రీ. వెంకట రాజా గౌడ్ శ్రీ.రాజశేఖరరెడ్డ ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి గారు మరియు శ్రీ రంగా కృష్ణ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి పల్లె పల్లె లోని ప్రతి ఒక్కరికి చెప్పాలి

## జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్

**చేగుంట ::మేజర్ న్యూస్::**

ం ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకం అర్హులైన పేదవాళ్లకు అందేలా చూడాల్సిన బాధ్యత, పథకాల గురించి పల్లె పల్లెలోని ప్రతి ఒక్కరికి వివరించి చెప్పాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తల పై ఉందని జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం చేగుంట మండలం వడియారంలో జరిగిన దుబ్బాక నియోజ కవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి అనేక మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన, టీపీసీసీ ఉపాధ్యక్షులు పణ్యాల శ్రవణ్ కుమార్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ వారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దౌల్తాబాద్ మండల మాజీ



ఎంపీపీ వరలక్ష్మి భర్త, మల్లేశం పల్లి గ్రామ మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి పేదలకు గృహ నిర్మాణం చేపట్టాలని నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. 500 కే పేదలకు గ్యాస్ అందించిన ఘనత కూడా తమదేనన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. విద్యా, వైద్యం, గృహం, తాగు సాగు నీరు పేదలకు ఉచితంగా అందించాలని ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

ఇప్పటి వరకు 900 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందజేశామన్నారు. తొమ్మిది వేల కోట్లతో పేదలకు సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఆశ పెట్టి రైతులను మోసం చేయగా,తాము హామీ ఇచ్చిన మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేశామన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు 6000 రైతులకు అందించామన్నారు. రాష్ట్రంలో పేదలకు 17 లక్షల గృహాలు నిర్మించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించిన అదృష్టం కూడా తమదేమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్లే రైతులకు యూరియా కొరత ఏర్పడిందని ఆరోపించారు. రాష్ట్రానికి ఏడు లక్షల టన్నుల యూరియా అవసరముండగా అందులో సగం మాత్రమే కేంద్రం ఇచ్చిందన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసమే మెగా ప్రాజెక్టులు చేపట్టిందని దుయ్యబట్టారు. కుటుంబ సభ్యుల ఆదాయం కోసమే ఈ మెగా ప్రాజెక్టులను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కూడా కార్యకర్తలపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కార్యకర్తలకు మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, రెడ్డి పల్లి సొసైటీ చైర్మన్ మ్యాకల పరమేష్, కాంగ్రెస్ నాయకులు దొంతి రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, పెంటారెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి రెండు రోజుల పాటు వాతావరణం చల్లగా ఉంటుంది ప్రజలు జాగ్రత్త వహించాలి డాక్టర్ సలావుద్దీన్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



రేపటి నుండి ఆగస్టు 22 వరకు వాతావరణం గత సంవత్సరం కంటే చల్లగా ఉంటుంది. దీన్ని అప్హెలియన్ (Aphelion) ఫినామినాన్ అని అంటారు. ఇది రేపు ఉదయం 5:00 గంటల నుండి 7:00 గంటల మధ్య ప్రారంభమవుతుంది. మనం ఈ అప్హెలియన్ ఫినామినాన్ను కేవలం గమనించడమే కాకుండా అనుభవిస్తాము కూడా. ఇది ఆగస్టు 22, 2025 న ముగుస్తుంది.ఈ సమయంలో మునుపెన్నడూ అనుభవించని విధంగా చల్లని ఉష్ణోగ్రతలు ఉండవచ్చు. దీని కారణంగా శరీర నొప్పులు, గొంతు రాపిడి, జ్వరం, దగ్గు, శ్వాస సంబంధిత సమస్యలు రావచ్చు. కాబట్టి విటమిన్లు మరియు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలతో మీ రోగనిరోధక శక్తిని పెంచుకోవడం మంచిది.సాధారణంగా సూర్యుడు మరియు భూమి మధ్య దూరం 90,000,000 కి.మీ. ఉంటుంది. కానీ ఈ అప్హెలియన్ ఫినామినాన్ సమయంలో ఆ దూరం 152,000,000 కి.మీ.కి పెరుగుతుంది, ఇది 66% పెరుగుదల.దయచేసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

## అలుగు పారుతున్న మల్కా చెరువు



**రామాయంపేట మేజర్ న్యూస్**

గత రెండు రోజుల నుండి నిజాంపేట మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు నిజాంపేట మల్కచెరువు మత్తెడ దూకడంతో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.చల్మెడ,నందిగామ, గ్రామాల చెరువులు మత్తెడ దూకడంతో దిగువన ఉన్న నీరు మల్క చెరువులోకి చేరడం తో నిండుకుండలా మారి మత్తెడ దూకడం జరుగుతుందన్నారు. మత్తెడను చూసేందుకు చుట్టుముట్టూ గ్రామాల ప్రజలు వచ్చి సెల్ ఫోన్ లలో సెల్ఫీలు దిగుతూ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## రైతులకు అవసరమైన యూరియా జిల్లాలో ఉంది

### కలెక్టర్ రాహుల్ రాజ్...

**పాపన్నపేట, మేజర్ న్యూస్:**

జిల్లాలో అవసరమైన మేర ఉందని రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ సూచించారు ఆయన బుధవారం పాపన్నపేటలో ఎరువుల దుకాణం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 900 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని ఇంకో 1500 మెట్రిక్ టన్నుల యూరియా 10 రోజులో వస్తుందన్నారు. అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేసి సహకరించాలని సూచించారు. సంబంధిత అధికారులు నిత్యం పరిరక్షించాలని ఆయన ఆదేశించారు.కేవలం యూరియానే కాకుండా నత్రజని ఆధారిత కాంప్లెక్స్ ఎరువులను, నానో యూరియాను కూడా వాడవలసిందిగా ఆయన సూచించారు.

